APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 06-02-2025 | సంపుటి : 15 | సంచిక : 200 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



**మున్సిపాలిటీని పరిశీలించిన రీజనల్ డైరెక్టర్**

2లో



**గొంగడి త్రిషకు సిఎం అభినందనలు**

2లో

# బిసి కులగణన సర్వే తప్పుల తడక



- పార్లమెంట్ వేదికగా అబద్దాలు చెప్పిన రాహుల్
- అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి
- రాహుల్‌కు లేఖ రాసిన కెటిఆర్..

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్



ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేష-రతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా

మిగతా 2వ పేజీలో...

# కులగణన ఓ ఎక్స్‌రే!

- కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు
- కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు
- కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు
- దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు

మిగతా 2వ పేజీలో...



## కూలీలు సజీవ సమాధి!

- ఎల్బీనగర్‌లో దుర్ఘటన
- సెల్లార్ పనుల్లో విరిగిన మట్టిగడ్డలు
- ముగ్గురు కూలీలు సజీవ సమాధి
- ఒకరికి తీవ్రగాయాలు
- మృతులందరూ బీహార్ వాసులుగా గుర్తింపు

ఎల్బీనగర్ లో విషాదం సెల్లార్ పనులు చేస్తుండగా విరిగిన మట్టిగడ్డలు ముగ్గురు కూలీలు సజీవ సమాధి. మరో ముగ్గురు కూలీలు సజీవ సమాధి. ఒకరికి తీవ్రగాయాలు ఒకరికి తీవ్ర గాయాలు మృతులందరూ బీహార్ వాసులుగా గుర్తింపు హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది.

2లో



## రోడ్డెక్కిన వీఆర్‌ఏలు, మాజీ సర్పంచ్‌లు

- మరోసారి ఉద్రిక్తతల వేదికగా రాజధాని
- మినిస్టర్స్ క్వార్టర్స్ దగ్గర వీఆర్‌ఏల ధర్నా
- మరోవైపు సచివాలయం ముట్టడికి మాజీ సర్పంచుల పిలుపు

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరోసారి ఉద్రిక్తతలు వేదికగా నిలిచింది. హైదరాబాద్ వీఆర్‌ఏ, మాజీ సర్పంచ్ లు రోడ్డెక్కారు. దీంతో అక్కడ తీవ్రఉద్రిక్తత నెలకొంది. రాష్ట్రంలో 3,797మంది వీఆర్‌ఏలను ఉద్యోగాల్లోకి తీసుకోవాలనిడిమాండ్ చేస్తూ రోడ్డు పై భైఠాయించారు.

2లో



## అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలోకి రండి

2లో

# పోస్టుల కోసం కొట్టుకుంటున్నారు!

- కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా తలవంపులకు గురవుతున్న పరిస్థితి
- సోషల్ మీడియా గొప్పతనాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించలేని దుస్థితి
- ఇలాగైతే కాంగ్రెస్ సోషల్ మీడియా బలపడేది ఎప్పుడు?
- సోషల్ మీడియా చైర్మన్‌ను మార్చి మరోవ్యక్తిని నియమిస్తారని ప్రచారం
- చైర్మెన్ పోస్ట్ కోసం ఇద్దరు ముగ్గురు నాయకుల మధ్య తీవ్ర పోటీ

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
మొన్నామధ్య కాంగ్రెస్ పార్టీ ఒక పోల్ పెట్టింది. తన ట్విట్టర్ ఖాతాలో ఈ పని చేసింది. కానీ ఆ పార్టీ అనుకున్న దానికంటే వ్యతిరేక ఫలితం వచ్చింది. ప్రజా పాలన కంటే ఫామ్ హౌస్ పరిపాలనే బాగుందని మెజారిటీ ఓటర్లు



అభిప్రాయపడ్డారు. ఇందులో సహేతుకత ఎంత ఉంది? ఇందులో ఎవరు పాల్గొన్నారు? అనే విషయాలను కాస్త పక్కన పెడితే ఈ పోల్ ను భారత రాష్ట్ర సమితి అత్యంత తెలివిగా హైజాక్ చేసింది. దేశ విదేశాలను బాట్ లతో కొట్టి పడేసింది. ఇక్కడే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా బలాన్ని అంచనా వేయడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విఫలమైంది. ఆ తర్వాత జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇదే విషయాన్ని కేసీఆర్ ఇటీవల గజ్వేల్ నాయకులతో నిర్వహించిన

మిగతా 2వ పేజీలో...

# కేసీఆర్ సర్వే వర్సెస్ రేవంత్ సర్వే

- బీసీల మద్దతు కోసం రాజకీయ రచ్చ
- అన్ని పార్టీలు అదే పనిలో పడ్డ నేపథ్యం
- 50 శాతం పైగా బీసీలున్నారంటున్న బీఆర్ఎస్
- శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ప్రభుత్వ రిపోర్టును చింపి కాల్చేసే విన్యాసాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం తమ సర్వే రిపోర్టు బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదం.

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో ఇప్పుడు కులగణన రాజకీయాలు చాలా పై స్థాయిలో నడుస-్తున్నాయి. బీసీల మద్దతు కోసం అన్ని పార్టీలు అదే పనిగా ప్రయత్నిస్తున్నాయి. తెలంగాణ సర్కార్ చేసిన కులగణన సర్వేలో అసలు బీసీల సంఖ్య తక్కువగా వచ్చిందని బీఆర్ఎస్ అనుకూల బీసీ సంఘాలు అంటున్నాయి. శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఓ సమావేశం పెట్టి తమ జనాభా యాభై శాతానికిపైగా ఉంటుందని కేసీఆర్ చేసిన సుమగ్ర కుటుంబ సర్వేలో



తేలిందని ఇప్పుడు ఎందుకు తగ్గిపోయారని విమర్శించడం ప్రారంభించారు. ప్రభుత్వం చేసిన రిపోర్టును మీడియా ముందు చింపేయడం కాల్చేయడం వంటి విన్యాసాలు చేశారు. అయితే తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన రిపోర్టు మా-త్రమే అధికారికం అయింది. ఎందుకంటే ఆ బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదించేశ-ారు. ఇంక ఆ రిపోర్టును బీసీ సంఘాలు చించేసినాకాల్చేసినా ప్రయోజనం ఉ ండదు. మరో ప్రింట్ తీసుకోవచ్చు. గతంలో చేసిన సర్వేలో ఎక్కువ మంది ఉ న్నారని వాదించడానికి

మిగతా 2వ పేజీలో...



## కుంభస్నానం దైవానుగ్రహం

**త్రివేణీ సంగమ స్నానంపై మోడీ**

**ప్రయాగరాజ్ - నీలగిరివార్త :**
ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు. ప్రధాని మోడీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోడీ మంత్రోచ్చాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్థనలు చేశారు. 'ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మందిఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమ య్యాను' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'గంగా

మిగతా 2వ పేజీలో...

# కాంగ్రెస్ గేమ్ ఛేంజర్ ఆయనే!



- సీఎం రేవంత్ రెడ్డి ఫ్రీహ్యాండ్ ఇవ్వడంతోనే!
- దావోస్ పర్యటనలో ఐటీశాఖ శ్రీధర్ బాబు చక్రం తిప్పారా!
- ప్రపంచంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరోసారి పెంచేశారా?
- చంద్రబాబు లాంటి ఉద్దండుడని తలదన్నేలా బిజినెస్ డీల్స్!
- గతంలో ఎన్నడూ లేని రీతిలో లక్షా 75 వేల కోట్ల పెట్టుబడులు
- అసలైన గేమ్ చేంజర్ మంత్రి శ్రీధర్ బాబు అని టాక్
- రాష్ట్రంలో కొత్త సర్కార్ ఏర్పాటుతో హైడ్రా పేరుతో దూకుడు
- హైడ్రా దెబ్బకు కుప్పకూలిన రియల్ ఎస్టేట్! పరిశ్రమల ఏర్పాటు తిరోగమనం
- భవనాలు, ఇళ్లను కూల్చబోమని హైడ్రా కమీషనర్ రంగనాథ్ ప్రకటన
- హైడ్రా కమీషనర్ రంగనాథ్ ప్రకటన వెనుక మంత్రి శ్రీధర్ బాబు హస్తం!
- ఐటీశాఖను పరుగులు పెట్టిస్తున్న మంత్రిపై తోటి మంత్రుల ప్రశంసలు
- కొత్తకొలువులపై టెన్షన్ పడిన టెకీలు మంత్రి పనితీరుపై పొగడ్తల వర్షం

- చెన్నూరి అన్వేషి,
నీలగిరివార్త ప్రత్యేకం



## అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలోకి రండి : సిపి శ్రీనివాస్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**
మంచిర్యాల జిల్లా రామగుండం పోలీస్ కమీషనర్ యం.శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ లు బుధవారం మావోయిస్టు కుటుంబ సభ్యులను కలిసారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన జాడి భాగ్య అలియాస్ పుష్ప రెండున్నర దశాబ్దాల క్రితం ఉద్యమ బాట పట్టింది. పుష్ప తల్లి మల్లమ్మతో పాటు కుటుంబ సభ్యులను కలిసిన సిపి శ్రీనివాస్ స్థితిగతులను, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుప్పట్లు, నిత్యావసర సరకులను అందజేశారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సిపి శ్రీనివాస్ మాట్లాడుతూ మావోయిస్టు దంపతులైన జాడి పుష్ప, జాడి వెంకటిలు 1999లో అజ్ఞాతంలోకి వెళ్లడం జరిగిందని అన్నారు. వనం వీడి జనంలోకి వచ్చేలా చూడాలని, లొంగిపోతే ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లు చేస్తామని పుష్ప తల్లి మల్లమ్మ, కుటుంబ సభ్యులు ఆవుల గంగారాం లను కోరారు. ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో ఉంటూ మావోయిస్టు పార్టీలో పని చేసి సాధించింది శూన్యమని అన్నారు. ఇకనైనా పుష్ప అజ్ఞాతం వీడి జనంలోకి రావాలని ప్రస్తుత రోజుల్లో మావోయిస్టులకు ప్రజాదరణ కరువైందని అజ్ఞాత జీవితం గడుపుతున్న ఎందరో మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో హతమయ్యారని తెలిపారు. అదేవిధంగా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే వారిపై ఉన్న రివార్డ్ తోపాటుగా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్, తాళ్ళ గురిజాల ఎస్ఐ రమేష్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపాలిటీని పరిశీలించిన రీజనల్ డైరెక్టర్ షాహిద్ మసూద్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**
మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీలో పర్యటించిన వరంగల్ రీజనల్ డైరెక్టర్ (ఆర్డీ.ఎం.ఏ) షాహిద్ మసూద్. గతవారం రీజనల్ డైరెక్టర్ బాధ్యతలను చేపట్టిన షాహిద్ మసూద్ అన్ని మున్సిపాలిటీలను నేరుగా పరిశీలిస్తున్నారు. కాగా బుధవారం మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని చెతలపూర్ కేంద్రంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను తనిఖీ చేశారు. డంపింగ్ యార్డ్ ప్రాంతంలో బయో మైనింగ్ సైట్ ను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డ్ ప్రాంగణంలో షాహిద్ మసూద్ మొక్కలు నాటారు. అయిన వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్, ప్రజారోగ్య శాఖ సర్కిల్, వరంగల్ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ డివిజన్, అదిలాబాద్ గంగాధర్ రావడం జరిగింది మరియు బయో మైనింగ్ కు సంబంధించిన ఏజన్సీ అధికారులు, పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి టి.రాజలింగు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి, సానిటరీ ఇన్స్పెక్టర్ వి.శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బంగారి శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం.గోపికృష్ణ ఇతర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**
భారత్ రాష్ట్ర సమితి మందమర్రి పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవీందర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మద్ది శంకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హరిహర పెట్రోల్ బంకు కేంద్రంగా మద్ది శంకర్ జన్మదిన వేడుకలను పట్టణానికి చెందిన గులాబీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవీందర్, మేడిపల్లి సంపత్, కొంగల తిరుపతి రెడ్డి, ఒరుగొండ రాజశేఖర్, సూరిబాబు, ఈశ్వర్, శివ, బర్ల సదానందం, కనకం రవీందర్, తోగరి వెంకటి, బట్టు రాజ్ కుమార్, బొరిగం వెంకటేష్, పొసల ఓదెలు, లక్ష్మణ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఉపరితల గనిని సందర్శించిన చింతల శ్రీనివాస్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మందమర్రి ఏరియాలోని కే.కే.ఓ.సి.పి గనిని బుధవారం జి.ఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ సందర్శించారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వేదికగా జిఎం జి.దేవేందర్ మొక్కను అందజేసి శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, నా రక్షణ నాదే బాధ్యత నుండి నా రక్షణ నా కుటుంబ బాధ్యతగా మనకు మనమే స్వతహాగా రక్షణ పొందాలని అన్నారు. పని స్థలాలలో తొందరపాటుతనం చిన్న పొరపాట్లు, నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. పని స్థలాలను నిశితంగా పరిశీలించిన అనంతరమే విధులు నిర్వహించడం మంచిది అన్నారు. సూపర్వైజర్లు ముందుగా పక్కాగా పని స్థలాలను పరివేక్షణ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు సంస్థ తమదనే భావనతో పని చేస్తే ప్రగతి ఫలాలు విరబూస్తాయని స్పష్టం చేశారు. అదేవిధంగా సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను ప్రతి ఒక్కరూ చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.మల్లయ్య, ఏ.ఎస్.ఓ ఎం.రవీందర్, ఇంచార్జ్ కే.కే ఓ.సి.పి ప్రాజెక్ట్ ఇంజనీర్ సురేష్, ఇన్చార్జి మేనేజర్ శ్రీధర్ గౌడ్, రక్షణ అధికారి కుష్వా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గేమ్ ఛేంజర్ ఆయనే!

- సీఎం రేవంత్ రెడ్డి ఫ్రీహ్యాండ్ ఇవ్వడంతోనే!
- దావోస్ పర్యటనలో ఐటీశాఖ శ్రీధర్ బాబు చక్రం తిప్పారా!
- ప్రపంచంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరోసారి పెంచేశారా?
- చంద్రబాబు లాంటి ఉద్దండుడుని తలదన్నేలా బిజినెస్ డీల్స్!
- గతంలో ఎన్నడూ లేని రీతిలో లక్షా 75 వేల కోట్ల పెట్టుబడులు
- అసలైన గేమ్ చేంజర్ మంత్రి శ్రీధర్ బాబు అని టాక్
- రాష్ట్రంలో కొత్త సర్కార్ ఏర్పాటుతో హైడ్రా పేరుతో దూకుడు
- హైడ్రా దెబ్బకు కుప్పకూలిన రియల్ ఎస్టేట్! పరిశ్రమల ఏర్పాటు తిరోగమనం
- భవనాలు, ఇళ్లను కూల్చబోమని హైడ్రా కమీషనర్ రంగనాథ్ ప్రకటన
- హైడ్రా కమీషనర్ రంగనాథ్ ప్రకటన వెనుక మంత్రి శ్రీధర్ బాబు హస్తం!
- ఐటీశాఖను పరుగులు పెట్టిస్తున్న మంత్రిపై తోటి మంత్రుల ప్రశంసలు
- కొత్తకొలువులపై టెన్షన్ పడిన టెకీలు మంత్రి పనితీరుపై పొగడ్తల వర్షం

**చెన్నూరి అన్వేషి, నీలగిరివార్త ప్రత్యేకం :**




ఎన్నడూ లేని రీతిలో లక్షా 75 వేల కోట్ల పెట్టుబడులు తీసుకు రావడం లో మంత్రి సక్సెస్ అయ్యారా! చంద్రబాబు లాంటి ఉద్దండుడుని తలదన్నేలా బిజినెస్ డీల్స్ చేయడం లో తన మార్క్ చూపించారు.అటు సీఎం రేవంత్‌రెడ్డి కూడా మంత్రి ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో హైదరాబాద్ బ్రాండ్‌ను మరోసారి పెంచేశారా! దావోస్ వేదికగా తెలంగాణకు భారీగా పెట్టుబడులు వచ్చాయి. గత పదేళ్లలో ఏప్పుడు లేని రీతిలో ఏకంగా లక్షా 78 వేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి పెట్టుబడుల రూపంలో వచ్చాయి. అయితే తెలంగాణకు రికార్డు స్థాయిలో పెట్టుబడులు రావడం వెనుక అసలైన గేమ్ చేంజర్ మంత్రి శ్రీధర్ బాబు అని టాక్ వినిపిస్తోంది. ఆయన కృషివల్లే రాష్ట్రానికి పెట్టబడుల వరద పారినట్టు ప్రచారం జరుగుతోంది. అటు దావోస్ పర్యటనకు ఏపీ సీఎం చంద్రబాబు లాంటి ఉద్దండులు వచ్చినా తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి శ్రీధర్ బాబు సక్సెస్ అయ్యారనే చెప్పాలి. అందుకే ఇన్ఫోసిస్, విప్రో కంపెనీలు కూడా తమ కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు ముందుకొచ్చాయి. అయితే రేవంత్ రెడ్డి కూడా మంత్రి శ్రీధర్ బాబుకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వడం తో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరోసారి ప్రపంచానికి తెలిసి వచ్చిందని ప్రశంసల వర్షం కురుస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు కేవలం 25 వేల 750 కోట్లు మాత్రమే కానీ ఒక్క ఏడాదిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి లక్షా 78 వేల కోట్లు తీసుకువచ్చింది. గతేడాది కూడా రాష్ట్రానికి 40 వేల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ఐటీ శాఖ సెక్రటరీగా కొనసాగిన జయేష్ రంజన్‌ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ఆయన అన్ని విధాలుగా సహకరిస్తున్నారు. ముఖ్యంగా దావోస్ టూర్‌లో శ్రీధర్ బాబు చొరవను ప్రత్యేకంగా చెప్పుకోవాలి.ఆయన పలు కంపెనీ లతో చర్చలు జరిపారు. రాష్ట్రంలో 60 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు అమెజాన్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. అటు సన్ పెట్రో కెమికల్స్ 45 వేల 500 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు రెడీ అయ్యింది. అటు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది.మరోవైపు మెగా కంపెనీ 15 వేల కోట్లతో పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. ఐతే ఈ కంపెనీలన్నీ తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమని వారికి వివరించడం లో మంత్రి విజయవంతమయ్యారు. అంతేకాకాక కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్‌తో కలిసి చర్చలు సాగించారు. ఇలా లక్షా 78 వేల కోట్లు రాష్ట్రానికి వచ్చేలా కృషి చేశారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌పై దుష్ప్రచారం జరిగింది. రాష్ట్రం నుంచి పలు కంపెనీలు తరలిపోతున్నాయంటూ ప్రచారం జరిగింది. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో కొలువైన ఫాక్స్‌కాన్ కంపెనీ పెట్టుబడులను విరమించుకుంటున్న విధంగా ప్రచారం జరిగింది. దాంతో రంగంలోకి దిగిన ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు. ఫాక్స్ కాన్ చైర్మన్ యాంగ్ లియూ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చలు జరిపారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని వారికి భరోసా ఇచ్చారు. ఫాక్స్‌కాన్ కంపెనీ రాష్ట్రం నుంచి తరలిపోకుండా చర్యలు చేపట్టారు. రాష్ట్రంలో కొత్త సర్కార్ ఏర్పాటు కావడంతోనే హైడ్రా పేరుతో దూకుడు ప్రదర్శించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చాలాచోట్లు అక్రమ కట్టడాలను పేకమేడల్లా కూల్చివేసింది. దాంతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌పై దెబ్బ పడింది. అటు హైడ్రా దెబ్బకు రియల్ ఎస్టేట్ ఒక్కసారిగా కుప్పకూలింది. దాంతో జూన్ 2024 కు ముందు నిర్మించిన భవనాలు, ఇళ్లను కూల్చబోమని హైడ్రా కమీషనర్ రంగనాథ్ ప్రకటించారు. ఈ ప్రకటన వెనుక మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. ఒకవేళ మంత్రి శ్రీధర్ బాబు ఈ నిర్ణయం తీసుకోకుంటే అలా హైదరాబాద్‌లో రియల్‌ఎస్టేట్‌కు కోలుకోలేని దెబ్బ తగిలేదని చెబుతున్నారు. అటు ప్రభుత్వానికి కూడా ఆర్థికంగా ఇబ్బందులు ఎదురయ్యేవట. అందుకే మంత్రి శ్రీధర్ బాబు హైడ్రా కూల్చివేతలపై ఈ ప్రకటన చేయించారని చెబుతున్నారు.
మొత్తంగా ఐటీ శాఖను పరుగులు పెట్టిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుపై మంత్రులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగొచ్చిన మంత్రిని సహచర మంత్రులు ఘనంగా సత్కరించారు. మరోవైపు హైదరాబాద్‌కు ఐటీ కంపెనీల రాక కోసం ప్రయత్నిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుపై ఐటీ ఉద్యోగులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ కొలువుదీరడంతో పరిస్థితులు ఎలా ఉంటాయో? అని టెన్షన్ పడిన టెకీలు ఇప్పుడు మంత్రి శ్రీధర్ బాబు పనితీరుపై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

# బిసి కులగణన సర్వే తప్పల తడక

మొదటిపేజీ తరువాయి..
కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశిరచే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మీరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్దాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

# కులగణన ఓ ఎక్స్‌రే!

మొదటిపేజీ తరువాయి..
సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా , 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే పక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

# పోస్టుల కోసం కొట్టుకుంటున్నారు!

మొదటిపేజీ తరువాయి..
సమావేశంలో ప్రముఖంగా ప్రస్తావించారు. నేను కొడితే మామూలుగా ఉండదని కాంగ్రెస్ పార్టీ నాయకులకు హెచ్చరికలు పంపారు. అంతేకాదు ట్విట్టర్లో పెట్టిన పోల్ ను ప్రముఖంగా ప్రస్తావించారు. కేసీఆర్ లాంటి నాయకుడికి ఈ పోల్ లో ఉన్న నిజాలు ఎంత? దీనికున్న పారదర్శకత ఎంత? అనే విషయం తెలుసు. సోషల్ మీడియాలో ఇలాంటి పోల్స్ వల్ల జరిగే ప్రయోజనం కూడా ఉండదని తెలుసు. అయినప్పటికీ కూడా సోషల్ మీడియా ప్రభావం తెలుసు కాబట్టి కేసీఆర్ ఆ విషయాన్ని పదే పదే ప్రస్తావించారు. కానీ సోషల్ మీడియా గొప్పతనాన్ని దానివల్ల ఉన్న ఉపయోగాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించలేకపోతోంది. అందువల్లే అధికారంలో ఉన్నప్పటికీ తన సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేసుకోవడంలో పూర్తిగా విఫలమవుతోంది. చివరికి భారతీయ జనతా పార్టీ కూడా సోషల్ మీడియాలో అత్యంత బలంగా ఉంది. యూట్యూబ్ ఛానల్స్, వెబ్ సైట్లు ఇతరత్రా వాటితో భారతీయ జనతా పార్టీ తనకు అనుకూలంగా ప్రచారం చేసుకుంటున్నది. జాతీయ అంశాలు, రాష్ట్రీయ అంశాలకు ఇందులో ప్రాధాన్యమిస్తుంది. ఇక భారత రాష్ట్ర సమితి కూడా తనకు అనుకూలంగా ఎన్నో యూట్యూబ్ ఛానల్స్ ను మలచుకుంది.వెబ్ సైట్ ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక ట్విట్టర్ హ్యాండిల్స్ అయితే కొన్ని వందల ఖాతాలు ఉన్నాయి. వీటన్నిటిని కూడా భారత రాష్ట్ర సమితి చాలా తెలివిగా నిర్వహిస్తున్నది. సోషల్ మీడియాలో ఎంత గాలి పోగేయాలో అంతలా చేస్తోంది. ఇటీవల నిర్వహించిన పోల్ వల్ల కాంగ్రెస్ పార్టీకి తీవ్రమైన నష్టం జరిగింది. అయినప్పటికీ ఆ పార్టీ దిద్దుబాటుచర్యలకు ఉపక్రమించడం లేదు. పైగా ఏదో జరిగిపోయింది అన్నట్టుగా ఉంటుంది. అయితే ఇప్పుడు సోషల్ మీడియా చైర్మన్ ను మార్చుతారని మరో కొత్త వ్యక్తిని నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ గనుక ఇదే జరిగితే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ముందు ఓడిపోయినట్టు కాంగ్రెస్ ఒప్పుకోవాల్సి ఉంటుంది. దీనిని భారత రాష్ట్ర సమితి మరింత బలంగా ప్రచారం చేసుకుంటుంది.. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా తల వంపులకు గురికావాల్సి ఉంటుంది. మరోవైపు సోషల్ మీడియా చైర్మన్ పోస్ట్ కోసం ఇద్దరు ముగ్గురు నాయకుల మధ్య తీవ్ర పోటీ ఉందని తెలుస్తోంది. వారంతా కూడా ఎవరికివారు బల ప్రదర్శన చేస్తున్నట్టు సమాచారం. ఒక నాయకుడు అయితే నేరుగా ఓ కేబినెట్ ర్యాంక్ మంత్రితో దీపామున్షి ని కలిసినట్టు ప్రచారం జరుగుతోంది. ఇంకొక నాయకుడు అయితే తన గాడ్ ఫాదర్ ద్వారా కేసి వేణుగోపాల్ కు ఫోన్ చేయించినట్టు సమాచారం. ఇలా పదవుల కోసం నాయకులు కొట్లాడుకుంటూ ఆయాచిత బలాన్ని అందించే సోషల్ మీడియా విభాగాన్ని పక్కనపెడుతున్నారు. దానిని బలోపేతం చేసుకోకుండా పరువు తీసుకుంటున్నారు. ఇలాగే అయితే కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం బలోపేతం కావడం కాదు కదా నానాటికి బలహీనమవుతుంది. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు.

## కేసీఆర్ సర్వే వర్సెస్ రేవంత్ సర్వే

మొదటిపేజీ తరువాయి..
కూడా అవకాశం లేదు. కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మంగా చేసిన కుటుంబ సర్వేను అసెంబ్లీలో పెట్టలేదు. ఆమోదించలేదు. అందులో ఇంత పర్సంటేజీ అని తేలిందని ఓ పీడీఎఫ్ ను ఓ ప్రభుత్వ శాఖ వెబ్ సైట్లో ఎవరికీ కనిపించకుండా అందుబాటు లో ఉంచారు.ఇప్పుడు అది కూడా తీసేశారు. కేసీఆర్ ఆ సర్వే వివరాలను రాజకీయంగా ఉపయోగించు కొంటున్నాడని కానీ ప్రజల కోసంకాదని దాన్ని అసెంబ్లీలో పెట్టి ఆమోదించి ఉంటే చట్టబద్ధత వచ్చి ఉండేదన్నారు.ఇప్పుడు ఆ నివేదిక లో బీసీలే ఎక్కువగా ఉన్నారని వాదిస్తున్నారు. నిజానికి ప్రజలు సర్వేలో పాల్గొన్న వారు స్వచ్ఛందంగా తమ సామాజికవర్గాలను చెప్పుకోవాలి.నేరుగాచెప్పుకునే విషయంలో చాలామంది ఆసక్తి చూపించరు. అందుకే ఇలాంటి సర్వేల్లో ఎంత మంది నిజం చెబుతారన్న సందేహం కూడా ఉంది.

## కుంభస్నానం దైవానుగ్రహం

మొదటిపేజీ తరువాయి..
మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ ఆశీర్వదించుగాక' అని మోడీ అన్నారు. ప్రధాని మోడీ త్రివేణి సంగమం వద్దకు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం చేతులు ఊపుతుండగా ఆయన ప్రత్యభివాదం చేశారు. పవిత్ర స్నానం ఆచరించిన తరువాత ప్రధాని మోడీ నదిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక వేదికపైకి ఎక్కి హారతి సహా పూజాదికాలు నిర్వహించారు. ఆయన పవిత్ర నదులకు పాలు, పూలు సమర్పించారు.




## కూలీలు సజీవ సమాధి!

- ఎల్బీనగర్‌లో దుర్ఘటన
- సెల్లార్ పనుల్లో విరిగిన మట్టిగడ్డలు
- ముగ్గురు కూలీలు సజీవ సమాధి
- ఒకరికి తీవ్రగాయాలు
- మృతులందరూ బీహార్ వాసులుగా గుర్తింపు

**నీలగిరివార్త ప్రతినిధి- రంగారెడ్డి జిల్లా :**
ఎల్బీనగర్ లో విషాదం సెల్లార్ పనులు చేస్తుండగా విరిగిన మట్టిగడ్డలు ముగ్గురు కూలీలు సజీవ సమాధి. మరో ముగ్గురు కూలీలు సజీవ సమాధి.ఒకరికి తీవ్రగాయాలు ఒకరికి తీవ్ర గాయాలు మృతులందరూ బీహార్ వాసులుగా గుర్తింపు హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. ఎల్బీనగర్ ప్రాంతం లో నేటి ఉదయం ఓ హొటల్ సెల్లార్ లో నిర్మాణ పనులు చేపడుతుండగా గోడ కూలి మట్టిగడ్డలు పని చేస్తున్న కూలీలపై పడ్డాయి.ఈదుర్ఘటనలో ముగ్గురు కూలీలు మట్టిపెడ్డల కింద పడి చనిపోయారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది స్పాట్‌కి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. చనిపోయిన వారి మృతదేహాలన బయటకు తీశారు రెస్క్యూ సిబ్బంది. ఇదే ప్రమాదంలో గాయపడిన దశరథ్ ని చికిత్స కోసం కామినేని ఆసుపత్రికి తరలించారు. మరణించిన, గాయపడిన వారందరూ బీహార్ వాసులుగా పోలీసులు వెల్లడించారు..

## రోడ్డెక్కిన వీఆర్ఏలు, మాజీ సర్పంచ్‌లు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో మరోసారి ఉద్రిక్తతలు వేదికగా నిలిచింది. హైదరాబాద్ వీఆర్ఏ, మాజీ సర్పంచ్ లు రోడ్డెక్కారు. దీంతో అక్కడ తీవ్రఉద్రిక్తత నెలకొంది. రాష్ట్రంలో3,797మంది వీఆర్ఏలను ఉద్యోగాల్లోకి తీసుకోవాలనిడిమాండ్ చేస్తూ రోడ్డు పై బైఠాయించారు. గత 15 నెలలుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై నిరసనకు దిగారు. తమ డిమాండ్ల సాధన కోసం మంత్రిని కలవడానికి అనుమతి ఇవ్వడం లేదంటూ రోడ్డుపై బైఠాయించారు వీఆర్ఏలు. దీంతో మినిస్టర్స్ క్వార్టర్స్ దగ్గర పరిస్థితి ఉద్రిక్తత నెలకొంది.



## గొంగడి త్రిషకు సిఎం అభినందనలు

**కోటి రూపాయల నజరానా ప్రకటన**

**హైదరాబాద్, నీలగిరివార్త :**
క్రికెటర్ గొంగడి త్రిషన్ సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. అలాగే ఆమెకు కోటి రూపాయాల నజరానా ప్రకటించారు. తెలంగాణలో క్రీడాకారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో రాణించిన క్రికెటర్ గొంగడి త్రిష బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా త్రిషను అభినందించి, శాలువాతో సీఎం సత్కరించారు. ఆమెకు రూ.కోటి నజరానా ప్రకటించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 6-2-2025





## విప్లవ సంస్కృతికోద్యమం నిర్మాణానికి పూనుకుందాం: అరుణోదయ








నీలగిరి వార్త, సూర్యాపేట:

రెండు అరుణోదయ సంస్థల విలీనం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం లోని పాత వ్యవసాయ మార్కెట్ నుండి శంకర్ విలాస్ మీదగా కొత్త బస్ స్టాప్ నుండి భారీ ర్యాలీ గా తిరుమల గ్రాండ్ వరకు చేరుకొని అరుణోదయ జండా ఆవిష్కరణను అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు పి నాగన్న ఆవిష్కరణ చేశారు. అనంతరం విలీన సభలో రాష్ట్ర అధ్యక్షులు వేణు అధ్యక్షతన ప్రారంభ ఉపన్యాసంలో ఎఐకెఎమ్ ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు విప్లవ సంస్కృతికి ఉద్యమాన్ని మరింతగా తీవ్రతరం చేయాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని అన్నారు. బుధవారం నాడు సూర్యాపేటలో జరిగిన రెండు అరుణోదయ సంస్థలు రానున్న కాలంలో ఈ కర్తవ్యాన్ని తమ భుజాల మీద ఎత్తుకోవాలని అన్నారు. కళ కళ కోసం కాదని అది ప్రజల కోసమని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అట్ల కృషి చేస్తూ తమ ప్రాణాలను అరుణోదయ కోసం అర్పించిన కానూరి వెంకటేశ్వరరావు, అరుణోదయ రామారావు, వై వెంకన్నలు చూపిన బాటలో ముందుకు కొనసాగాలని కోరారు. దేశంలో పెను ప్రమాదంగా ముందుకొస్తున్న కషాయికరణకు, కార్పొరేట్ కారణకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విలీన సభలో ముఖ్య వక్త యోచన మాట్లాడుతూ తుపాకి తూట ఎంత బలమైనదో . కళాకారుడు చేతిలోని డప్పు, కకాళీ గజ్జలు అంత బలమైనవి గుర్తించాలన్నారు. ప్రజా సమస్యలను ప్రజలకు అర్థం చేయించడంలోనే గాకుండా కళల కోసం తమ ప్రాణాలను అర్పించిన వారందరి వారసత్వంలో కొనసాగుతున్న అరుణోదయ నిజమైన విప్లవ సంస్కృతిక సంస్థ అని అన్నారు. ఈ విలీన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె గోవర్ధన్, ఆవునూరి మధు సూర్యాపేట జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, రాయి కృష్ణ, డాక్టర్ రంగారెడ్డి, ధర్మాజున్ చిన్ని, భద్రయ్యలు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం, ఉదయగిరి, చిరంజీవి, కిషన్, కంచన పల్లి సైదులు, సంజీవ, బొంగరపు వెంకన్న, లక్ష్మి, జ్యోతి, రాజమల్లయ్య, ఉమేష్, నాగేష్, వెంకన్న, పవన్, గంట నాగయ్య, పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, నర్సింహా రావు, పోలేబోయిన కిరణ్ కంచనపల్లి సైదులు, పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, బండి రవి, ప్రవీణ్, సామా నర్సి రెడ్డి, రమేష్, ప్రవీణ్, సంజీవ్ రెడ్డి మెబెల్లి తదితరులు పాల్గొన్నారు.

## ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క



హైదరాబాద్ నీలగిరి వార్త (ఫిబ్రవరి5) :

గాంధీభవన్‌లో పార్టీ కార్యకర్తలు, ప్రజలతో ముఖాముఖి వినతుల స్వీకరణ మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం 12వరకు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ స్టేట్ మహిళ జనరల్ సెక్రటరీ స్వర్ణ గౌడ్, రేణుకా తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పి సింధుశర్మ

### పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని , ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని జిల్లా ఎస్పి సింధుశర్మ సూచించారు. ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పి సింధుశర్మ సూచించారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్‌ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన పెంచాలన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్‌లుగా, బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ..., ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్సై మల్లారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖిల్లా దుర్గాన్ని సందర్శించిన ఆర్కియాలజిస్ట్ టెంపుల్ ఆర్కిటెక్ డాక్టర్ ఇమాని శివనాగిరెడ్డి

**రేచర్ల పద్మనాయక వెలమరాజులు నిర్మాణంలో**

**గొప్ప శిల్పకళా సంపద దాగి ఉంది**

**దేవరకొండ ఖిల్లా దుర్గం యొక్క వైభవం**

**ప్రపంచం గర్వించదగింది**

**అందమైన సుందరమైన కట్టడాలు ఆనాటి**

**ఇంజనీరింగ్ నైపుణ్యానికి అద్దం పడుతున్నాయి**

**సహజంగా ఉండే పల్లాన్ని చుట్టూ పతనం**

**చేసుకొని నీటి సౌకర్యం**

**ఒకనాటి టౌన్ ప్లానింగ్ నగర ప్రణాళికను**

**ఏర్పాటు చేసుకున్న దుర్గం**

**చారిత్రక సంపదను కాపాడుకోవాలి**

**రాచకొండ దేవరకొండ జంట కొండలు తెలంగాణ**

**చరిత్రలో మణిముక్తాలుగా నిలిచిపోతాయి**





దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ వైభవం చారిత్రక కట్టడాలు శిల్పకళా సంపద అడుగడుగునా అబ్బుర పరిచే గొప్ప నిర్మాణాలతోపాటు అశ్వశాలలు ధనాగారాలు గజశాలలు ఆయుధ గారాలు, కోశాగారాలు తో పాటు రాజు రాణి మందిరాలు నిర్మితమై ఉన్నటువంటి ఎగుడు దిగుడుగా ఉన్న గుట్టలపై వాటిని చుట్టూ ప్రహరిని కలుపుకుంటూ ప్రాణాలను తెగించి ఆనాటి శిల్పుల నిర్మించిన కోట గోడలు ఇప్పటికీ ఆనాటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి అద్దం పడుతున్నాయని ప్రముఖ ఆర్కియాలజిస్ట్ డాక్టర్ ఇమాని శివ నాగిరెడ్డి టెంపుల్ ఆర్కిటెక్ హిస్టోరియ%శీ% అన్నారు. బుధవారం ఆయన దేవరకొండ ఖిల్లా దుర్గాన్ని మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ చారిత్రక కారుడ యూనుస్ ఫర్హాన్ ఎన్విర్యాల్మెంట్ ఆఫీసర్ శక్రు నాయక్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ దేవరకొండ ఖిల్లా పరిరక్షణ కమిటీ కోశాధికారి ముసిని అంజన్ తో కలిసి పార్కు ఖిల్లాను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేచర్ల పద్మనాయకుల వెలమలు కొండవీటి రెడ్డి రాజులకు సమకాలికంగా కాకతీయ సామ్రాజ్య అనంతరం పరిపాలించిన పాలన కేంద్రాలుగా గుర్తింపు పొందాయని తెలిపారు. ఇంతటి గొప్ప కట్టడాలను పదిలంగా ఉంచుకోవడం కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్సై సురికి శంకర్ ,ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ శక్రు నాయక్, చారిత్రక కారుడు యూనుస్ ఫర్హాన్, దేవరకొండ ఖిల్లా దుర్గం పరిరక్షణ కమిటీ కోశాధికారి ముసిని అంజన్ ,తరిదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు బిట్ బ్యాంకులో అందజేత

**చంద్రన్న ఫౌండేషన్ సేవలను అభినందించిన ఉపాధ్యాయులు**

**పదవ తరగతి విద్యార్థులకు బిట్ బ్యాంకులు ఎంతో ఉపయోగకరం**

**100 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ సైన్స్ బిట్ బ్యాంకులు**

**స్ఫూర్తిదాయకంగా నిలిచిన చంద్రన్న ఫౌండేషన్**

**విద్యా దానం మహాదానం కొనియాడిన పట్టణ ప్రముఖులు పలువురు**

**విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలి**



దేవరకొండ నీలగిరి వార్త

కీర్తిశేషులు హనుమంతు చంద్రన్న ఫౌండేషన్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అటు ఆటలతోపాటు విద్యకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తూనే పేద విద్యార్థులకు విద్యా పరమైనటువంటి సహాయ సహకారాలు అందిస్తూ ఎప్పటికప్పుడు పేద ప్రజల గుండెల్లో కొలువై వారి బాధలను కష్టాలను కడతేర్చే చంద్రన్న ఫౌండేషన్ చిరస్థాయిగా నిలిచిపోతుందని పట్టణానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర ఉపాధ్యాయులు ప్రముఖులు పలువురు అన్నారు. అడిగితే ఇచ్చేది సాయం అడగకుండా ఇచ్చేది వరం అంటారు కొందరు.. వరాలిచ్చే కుటుంబంలో పూసిన హనుమంతు వెంకటేష్ గౌడ్, హనుమంతు శ్రీనివాస్ గౌడ్ హనుమంతు రాఘవేందర్ గౌడ్ లు వారి సంపాదనలో కొంత భాగం పేద ప్రజల కోసం చంద్రన్న ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండడం అభినందనీయం.

చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు 100 మంది 10వ తరగతి విద్యార్థుల కు ఇంగ్లీష్, మాథ్స్,సైన్స్ సబ్జెక్ట్ లతో కూడిన బిట్ బ్యాంక్ లను అందించడం జరిగింది, ఈ సందర్భంగా చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హన్మంతు వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ చదువు ఒక్కటే మనిషిని ఉన్నత స్థాయి కి తీసుకుని వెళ్తుంది అని ప్రతి ఒక్క విద్యార్థికి 10వ తరగతి అనేది చాలా విలువైనది కాబట్టి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు, మన ఊరికి మంచి పేరు తీసుకొనిరావాలి అని ఉజ్వల భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలి అని సూచించారు, అలాగే ఈ విద్యా సంవత్సరం నుండి మార్కుల రూపంలో ఫలితాలు వెలువడిస్తున్నందున దేవరకొండ మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులలో టాప్ మార్కులు వచ్చిన విద్యార్థికి చంద్రన్న గోల్డ్ మెడల్ అందించడం జరుగుతుంది అని ఇందులో రూపాయలు 50 వేలు నగదు ప్రోత్సాహకం మరియు మెడల్ ప్రతి సంవత్సరం చంద్రన్న వర్ధంతి జనవరి 24వ తేదీ న అందించనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పిపి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు, పాఠశాల ఉపాధ్యాయులు బక్కయ్య,సంతోష్ రెడ్డి,గిరి లక్ష్మయ్య, వినయ్ కుమార్,పాండ్రినాథ్ అంజయ్య,,శ్రీపతి రావు ,హెప్సిబా, లోక్యా నాయక్,మెర్లిన్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, జగదీశ్వర్ చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హన్మంతు సాయి చంద్ర గౌడ్,అనిల్,పృథ్వి,అంజి తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లిలో శిలలను పరిశీలించిన ఆర్కియాలజిస్ట్ ఈమని శివనాగిరెడ్డి



**గుడిపల్లిలో పలు చారిత్రక రాళ్లను పరిశీలన**

**ఏ శతాబ్దానికి చెందినవో గుర్తించి వాటి చరిత్రను వెలికితీత**

**గుడిపల్లిలో అనేక పురాతన దేవాలయాలు**

**చరిత్రను వెలుగులోకి తీసుకురావాలి**

పీఏ పల్లి దేవరకొండ నీలగిరి వార్త

చారిత్రాత్మక మైన శిల్ప సంపదతో పాటు అత్యంత పురాతనమైన దేవాలయాలు నిక్షిప్తమై చారిత్రాత్మక సంపద కలిగిన గుడిపల్లి శిల్ప సంపదను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్కేలజిస్ట్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. బుధవారం పీఏపల్లి మండలంలోని గుడిపల్లి గ్రామంలో మన ఊరు గుడిపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బోయ శ్రీనివాస్ రెడ్డి ,పడాల సైదులు దేవరకొండ దుర్గం చరిత్రకారుడు యూనుస్ ఫర్హాన్‌తో కలిసి గ్రామంలోని పురాతన శిలలను దేవాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండకు సమీపంలో గల గుడిపల్లిలో అనేకమైన వందల సంవత్సరాల క్రిందట చెక్కబడిన సందేశాత్మకమైనటువంటి శిల్పకళా సంపదతో కూడిన రాళ్లు రాళ్లతో నిర్మించబడినటువంటి కట్టడాలు పురాతనమైన దేవాలయాలు శిల్పకళా సంపద ఉన్నదని తెలిపారు. వీటిని బయటికి తీయడం కోసం గ్రామంలోని మన ఊరు గుడిపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోయ శ్రీనివాస్ రెడ్డి, పడాల సైదులు, యూనుస్ ఫర్హాన్ సముద్రాల శేఖర్, గోలి ఈశ్వర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## హరిత సేన రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎంపిక



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం లోని హరిత సేన నూతన అధ్యక్షుల ఎంపిక ప్రకటించిన హరిత సేన జిల్లా అధ్యక్షులు బత్తిని కమల్ గౌడ్ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ హరిత సేన వేములవాడ నియోజకవర్గ మండల నూతన అధ్యక్షులను ప్రకటించి వారికి హరిత సేన ప్రోగ్రాం గురుంచి వివరించి తమ మండల పరిధిలోని ప్రతి గ్రామం నుండి ఒకరిని ఎన్నుకొని రానున్న రోజుల్లో 17 తారీఖున ప్రతి గ్రామం నుండి కేసిఆర్ జన్మదినం సందర్భంగా 10 మొక్కలు నాటాలని వారికి తెలియజేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కమల్ గౌడ్ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు బుర్ర పూర్ణ చందర్ వేములవాడ అధ్యక్షులు ఏడపెల్లి మహేష్,రుద్రంగి మండల అధ్యక్షులు తర్రే గంగారెడ్డి చందుర్తి మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ నీరటీ కోనరావుపేట మండల అధ్యక్షులు ఏండి రహీమ్ కథలాపూర్ మండల అధ్యక్షులు గొల్లమడ గంగాధర్ భిమరం మండల అధ్యక్షులు లింగాల తిరుమల్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాల కలల బడ్జెట్

**అన్నివర్గాల ప్రజలకు వారి సమస్యలు పరిష్కరించేలా ఈ బడ్జెట్.**

**ప్రజలలో కాంగ్రెస్ పై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కొత్త నాటకానికి తరలేపిన కాంగ్రెస్ పార్టీ**

**ఎల్కతుర్తి బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

మధ్యతరగతి ప్రజలకు ఉద్యోగులకు ప్రధాని మోదీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 - 26లో 12 లక్షల రూపా యల వార్షిక ఆదాయం పై పన్ను రద్దు చేస్తూ ప్రకటించినందుకు ఎల్కతుర్తి మం డల కేంద్రంలోని కూడలి వద్ద ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో బీజేపి సీని యర్ నాయకులు కంచర్ల శంకరయ్య జన గణి కిష్టయ్య ముస్కె వెంకటేష్ యాదవ్ చిదురాల వెంకటేష్ ఠాగూర్ శ్యాంసింగ్ ఎడ్ల రగోత్తం రెడ్డి అల్లి కుమార్ అంబిర్ శ్రీనివాస్ కోరే కార్తీక్ బీట్ల లింగయ్య చదిరం రాకేష్ గణేష్ శ్రీనివాస్ గూడెల్లి శ్రీని వాస్ అరపల్లి మాజీ సర్పంచ్ బూర్గుల రామారావు బీజేవైఎం నాయకులు ఎర్రగోళ్ల రాజు వేల్పుల శ్రీనివాస్ కసరబోయిన దయాకర్ సంగా రమేశ్ దాసరి తేజ బోడపట్ల రాజు బొక్కలపటి కుమార్ మాంతుర్తి తిరుపతి కసర బోయిన రమేష్ మంతూర్తీ మనోహర్ మంతుర్తి కార్తీక్ పోలు శివ కసరబోయిన కిరణ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోయ హక్కుల ఉద్యమ పాట

**త్వరలో ప్రపంచవ్యాప్తంగా విడుదల**



కూకట్ పల్లి ఫిబ్రవరి 5 నీలగిరి వార్త

రామాయణ గ్రంధాన్ని రచించిన బోయ జాతి వీరుడు వాల్మీకి మహర్షి వారసులుగా వేల ఏండ్ల నుండి అణిచివేతకు అవమానాలకు గురవుతూ నేటి వ్యవస్థలో కూడా సరైన గుర్తింపు లేక ఇంకా వెనుకబాటు తనానికి గురై ఉన్నాం ఆదివాసీలుగా ఉంటూ ప్రతి గ్రామాన్ని నిర్మించాం కొండ కోనల్లోన అడవి జాతి బిడ్డలమై ఎంతోగొప్పగా జీవించాం నేడు మా జీవితాలు దారి లేని బాటసారిగా మిగిలిపోయాయి మా హక్కుల్ని సాధించుకోవడానికి నేడు వాల్మీకి బోయరిజర్వేషన్ ఎస్టిలో చేర్చాలని పోరాటం చేస్తున్నాం మా ఉద్యమం ప్రపంచ వ్యాప్తంగా తెలువడానికి పాటతో దండిగా దండై కదిలి వస్తున్నాం రచయిత శ్రీపతి రాము గాయకులు నరేష్ పుల్యాల సంగీతం కిట్టు భీమారం నిర్మాత బోగి నాగరాజు నార్లాపూర్. ఆదివాసీలుగా అవనిపై చేసిన మా పోరాటాలను త్యాగాలను మళ్లీ మా చరిత్రను వెలికి తీసి ప్రపంచానికే చాటి చెప్పడానికి పాట రూపంలో తీసుకొస్తున్నాం అతి త్వరలో పాట రాబోతుంది దీనికి మద్దతుగా అన్ని కులాల వారు మాతోపాటు నడవాలని ఎస్టీ జాబితాలో చేర్చి మా జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలని అది ఎస్టీ జాబితాలో మాత్రమే పొందుపరిచాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తున్నాం.

# సైట్ టీ బి ఇంజక్షన్‌తో క్షయ నిర్ధారణ మరింత వేగం

**డి యం అండ్. హెచ్ఒ కోటాచలం**



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

సైట్ టీబి ఇంజక్షన్‌తో క్షయ వ్యాధి నిర్ధారణలో మరింత వేగం పుంజుకోనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. ఈరోజు లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో నిశ్చయ్ సివిర్ క్యాంపు నందు జిల్లాలో తొలిసారి సైట్ టిబి ఇంజక్షన్ ను ప్రారంభించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియా వ్యక్తులను గుర్తించడంలో మరింత ఉపయోగకారిగా సైట్ టీబీ ఇంజక్షను ఉంటుందన్నారు. మన జిల్లాలో టీబీ నిర్ధారణకు కళ్లపరీక్ష, ఎక్స్ రే ద్వారానే కాక సైట్ టిబి ఇంజక్షన్ ద్వారా రోగి యొక్క సంబంధిత వ్యక్తులకు వ్యాధి సోకిందా లేదా అనే విషయాన్ని త్వరగా తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నాజియా తబుస్సం, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ జయ మనోరి, పల్మనాలజిస్ట్ డాక్టర్ పాపిరెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ వేణుగోపాల్ నాయక్ , డాక్టర్ పుష్పలత, సి హెచ్ ఓ లు పద్మ, మనోహర రాణి, జిల్లా కో ఆర్డినేటర్ ప్రసాద్, మాధవ్,వైద్య సిబ్బంది ఇందిరాల రామకృష్ణ మమత, శ్రీనివాస్ ,రమేష్ ఝాన్సీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రథోత్సవం

గట్టుపల, నీలగిరి వార్తా ప్రతినిధి, ఫిబ్రవరి 5:



గట్టుప్పల్ మండల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి 47వ, వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ పార్వతీ పరమే శ్వరుల ఉత్సవ మూర్తులను అత్యంత సుందరంగా అలంకరించి అంగరంగ వైభవంగా రథోత్సవం పై ఊరేగించారు. రథోత్సవం ముందు కేరళ, భద్రాచలం నుండి వచ్చిన కళాకారుల నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. పరిసర గ్రామాల ప్రజలు బ్రహ్మోత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కర్ణాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ ఆలయ కమిటీ చైర్మన్ అవ్వారి గీత శ్రీనివాస్, ఎంపీటీసీ చెరుపల్లి భాస్కర్, మాజీ సర్పంచ్ ఇడం రోజా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నామని జగన్నాథం, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పకడ్బందీగా అమలు చేయాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 05:

మెదక్ మండలం పాతూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం మెదక్ ఆర్డీవో రమాదేవితో కలిసి కలెక్టర్ ఆకస్మికంగాపరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మంచి ఆహార పదార్థాలతో వంటలు చేయించి మంచి భోజనాన్ని విద్యార్థిని, విద్యార్థులకు కడుపునిండా భోజనాన్ని పెట్టాలని పాతూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే మంచినీటి సౌకర్యం,డైనింగ్ హాల్,క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారిని చూసి విద్యార్థులకు వడ్డి%శీ%చడా నికి సిద్ధంగా ఉన్న అన్నం పరిశీలించారు. వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం వండటానికి ముందే ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసాగించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట మెదక్ ఆర్డిఓ రమాదేవి,తహసిల్దార్ లక్ష్మణ్ బాబు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరెడ్మెట్ డిఫెన్స్ కాలనీలో హైడ్రా ఉదంతం - స్థానికుల ఆగ్రహం

మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి



హైదరాబాద్: నేరెడ్మెట్ డిఫెన్స్ కాలనీలో హైడ్రా అధికారుల జోక్యం స్థానికులను తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. సొసైటి భూముల్లో హైడ్రా చొరబాటుకు వ్యతిరేకంగా అక్కడి నివాసితులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**హైడ్రా అధికారుల చర్యలపై ప్రజల ఆందోళన**

డిఫెన్స్ కాలనీలోని కొన్ని ప్లాట్ల విషయంలో హైడ్రా అధికారులు హడావుడి చేస్తున్నారు. తమకు హక్కులు లేని భూముల్లో జోక్యం చేసుకోవడ మేం టని స్థానికులు హైడ్రా అధికారులను ప్రశ్నిస్తు న్నారు. "సొసైటీ భూముల్లో మీకేం పని?" అని నిలదీశారు.

**హైడ్రాకు ప్రైవేట్ భూములతో ఏమిటి సంబంధం?**

లీగల్ హక్కులు ఉన్న భూముల్లో హైడ్రా జోక్యం ఎందుకని ప్రశ్నిస్తున్నారు బాధితులు. ప్రభుత్వ భూములను, చెరువులను, పార్కులను కాపాడాల్సిన హైడ్రా ప్రైవేట్ భూముల్లోకి ఎందుకు వస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కొత్తగా ఎన్నికైన కమిటీపై ఆరోపణలు**

ఈ వివాదంలో కొత్తగా ఎన్నికైన సొసైటీ కమిటీ పాత్రపై పాత కమిటీ సభ్యులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. "పాత కమిటీ కాలంలో ఎలాంటి సమస్యలు రాలేదు. కొత్త కమిటీ అనవసరమైన ఫిర్యాదులు హైడ్రా.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆశాస్త్రీయం ఆమోదయోగ్యం కాదు

**ఏఐ ఎఫ్ బి కన్వీనర్ సయ్యద్ తోపిక్ అలీ**

కూకట్ పల్లి ఫిబ్రవరి 5 నీలగిరి వార్త



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆశాస్త్రీయం ఆమోదయోగ్యం కాదు. బీసీలం ఎవరు అంగీకరించేది లేదు. ఆని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ హైదరాబాద్ కన్వీనర్ సయ్యద్ తోపిక్ అలీ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో వివిధ వర్గాల జనాభా శాతానికి సంబంధించిన వివరాలు ఆశాస్త్రీయంగాను ఆమోదయోగ్యంగా లేవు. ముఖ్యంగా బలహీన వర్గాలకు (బీసీ) చెందిన సమాచారం లో అస్పష్టత ఉందని భావిస్తున్నాం. అన్నారు. సర్వే ప్రకారంగా 134 కులాల బీసీల జనాభా శాతం కేవలం 46.25 శాతంగా చూపించటంలో ఏమాత్రం శాస్త్రీయత లేదు.

రాష్ట్ర జనాభా 4.10 కోట్లుగా ఉంటే సర్వేలో మాత్రం రాష్ట్ర జనాభా ని 3.54 కోట్లు గానే చూపించారు.

2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా3.51 కోట్లుగా ఉంటే 2014 సమగ్ర కుటుంబ సర్వే ప్రకారంగా 3.68 కోట్లుగా ఉంది ప్రస్తుత సర్వే ప్రకారంగా రాష్ట్ర జనాభా 3.54 కోట్లకి ఎలా తగ్గింది?. అని ఆయన ప్రశ్నించారు.

సమగ్ర కుటుంబ సర్వే (ఎస్ కె ఎస్) ప్రకారంగా తెలంగాణ రాష్ట్రంలో 51.1 శాతం బీసీ జనాభా ఉంటే ప్రస్తుత సర్వే ప్రకారం గా బీసీ జనాభా 46.25 శాతమే అంటే ఈ పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రం లో బీసీల జనాభా పెరగలేదని సర్వే చెబుతుంది. కదా అని ఆయన అన్నారు.

తెలంగాణ రాష్ట్రం లో బీసీలు 51 శా తం మైనార్టీ బీసీలు 10 శాతం కలిసి మొత్తం 61 శాతం పైగా ఉంటారు కానీ ప్రస్తుత సర్వే ప్రకారం గా 56.3 శాతం గానే చూపి స్తున్నారు. (46 బీసీం10 శాతం మైనార్టీ బీసీలు) రాష్ట్ర జనాభాలో ఎస్సీ ఎస్టీ మరియు ఓసీల జనాభా శాతం పెరుగుతుంది కానీ బీసీల జనాభా శాతం మాత్రం పెరగలేదని సర్వేలో చెప్పదలుచుకున్నారా! అని ఆయన ప్రశ్నించారు.

అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని సర్వే పై పున: సమీక్ష చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. తెలంగాణలో కుల గణన దేశానికి రోల్ మోడల్‌గా ఉండాలని మీరు ఆకాంక్షించారు కానీ రిపోర్టు చూస్తే రోల్డ్ గోల్డ్‌గా కనపడుతుంది. సమగ్రమైన సమాచారాన్ని సేకరిం చడంలో ఎన్యుమరేటర్లు విఫలమైనట్లుగా కనపడు తుంది. అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ హైదరాబాద్ కన్వీనర్ సయ్యద్ తోపీక్ అలీ అన్నారు.

# పాపన్నపేట చర్చిలో ప్రార్థన చేస్తున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 05:

మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని మిన్పూర్ గ్రామంలో నిర్వహించిన చర్చి వేడుకల్లో బుధవారం ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్.మైనంపల్లి రోహిత్ రావుకు ఆశీర్వాదం ఇస్తున్న సి ఎస్ ఐ చర్చి రెఫరెండ్ పాస్టర్ల తో పాటు పాపన్నపేట ఇతర చర్చిల పాస్టర్లు,చర్చి మందిరంలో ప్రార్ధనలకు వెళ్లిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా చర్చి ప్రాంగణంలో ప్రార్ధనలు చేశారు.

# తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకొని కాంగ్రెస్ నుంచి బహిష్కరించాలి

**రామాయంపేట రెడ్డి కుల సంఘం సభ్యుల డిమాండ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 05:

మెదక్ జిల్లా రామాయంపేట రెడ్డి కుల సంఘం సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న ఎలియాస్ చింత పండు నవీన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రామాయంపేట రెడ్డి కుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. బుధవారం సంఘం సభ్యులు మల్లన్న పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఒక ప్రజా ప్రతినిధి అయి ఉండి కులాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటున్న తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఒకసారి జైలు శిక్ష పాలైన తన వైఖరి మార్చుకొని తీన్మార్ మల్లన్న మరింతగా రెచ్చి పోతూ పెద్ద ఎత్తున గంగాలకు రెచ్చిపోతూ పెద్ద ఎత్తున దందాలకు అవినీతికి కార్యక్రమాలకు తెర లేపాలని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఓసీలకు కల్పించిన రిజర్వేషన్లను అపహాస్యం పాలు చేస్తున్న తీన్మార్ మల్లన్న అవినీతికర చేష్టలతో కోట్లు గడిచాడని వారు ఆరోపించారు. ఇకనైనా తీన్మార్ మల్లన్న రెడ్డి కులస్తులకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని లేనిచో బయట తిరగనివ్వమని సంఘం సభ్యులు హెచ్చరించా రు. రామాయంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు పత్రం అందజేస్తున్న రెడ్డి కుల సంక్షేమ సంఘం సభ్యులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 50 వేల రూపాయల ఆర్థిక సహాయం



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 05:

మెదక్ పట్టణానికి చెందిన మేఘన ఫోటో స్టూడియో స్నేహితుడు కీర్తిశేషులు కృష్ణమూర్తి మరణించగా బుధవారం మెదక్ పట్టణంలో ని వెస్లీ పాఠశాలలో 1993-94 బ్యాచ్ కు చెందిన స్నేహితులము కలిసి కృష్ణమూర్తి కుటుంబానికి 50,000/-ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహితులు జనార్ధన్ రెడ్డి,ఆనంద్ ప్రభుదయ,చరణ్, తులసి విజయలక్ష్మి, విజయానంద్, పి.ఈ.టి.మధు, సులేమాన్,నర్సింలు కృష్ణగౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస్ తోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తమ వంతు ఆర్థిక సహాయం చేసిన మిత్రులందరికీ కుటుంబ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# హనుమంతు చంద్రన్న గోల్డ్ మెడల్ కార్యక్రమానికి శ్రీకారం

**ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి జిపిఏ సాధించిన విద్యార్థులకు**

**50 వేలు నగదు గోల్డ్ మెడల్**

**ప్రతి సంవత్సరం చంద్రన్న వర్ధంతి జనవరి 24న పంపిణీ**

**చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు బిట్ బ్యాంకులో అందజేత**

**ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పదవ తరగతి విద్యార్థులకు గోల్డ్ మెడల్స్**

**చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 జిపిఎస్**

**చంద్రన్న ఫౌండేషన్ సేవలను అభినందించిన ఉపాధ్యాయులు**

**పదవ తరగతి విద్యార్థులకు బిట్ బ్యాంకులు ఎంతో ఉపయోగకరం**

**100 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ సైన్స్ బిట్ బ్యాంకులు**

**స్ఫూర్తిదాయకంగా నిలిచిన చంద్రన్న ఫౌండేషన్**

**విద్యా దానం మహాదానం కొనియాడిన పట్టణ ప్రముఖులు పలువురు**

**విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలి**

దేవరకొండ నీలగిరి వార్త

కీర్తిశేషులు హనుమంతు చంద్రన్న ఫౌండేషన్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అటు ఆటలతోపాటు విద్యకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తూనే పేద విద్యార్థులకు విద్యా పరమైనటువంటి సహాయ సహకారాలు అందిస్తూ ఎప్పటికప్పుడు పేద ప్రజల గుండెల్లో కొలువై వారి బాధలను కష్టాలను కడతేర్చే చంద్రన్న ఫౌండేషన్ చిరస్థాయిగా నిలిచిపోతుందని పట్టణానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర ఉపాధ్యాయులు ప్రముఖులు పలువురు అన్నారు. అడిగితే ఇచ్చేది సాయం అడగకుండా ఇచ్చేది వరం అంటారు కొందరు.. వరాలిచ్చే కుటుంబంలో పూసిన హనుమంతు వెంకటేష్ గౌడ్, హనుమంతు శ్రీనివాస్ గౌడ్ హనుమంతు రాఘవేందర్ గౌడ్ లు వారి సంపాదనలో కొంత భాగం పేద ప్రజల కోసం చంద్రన్న ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండడం అభినందనీయం.

చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు 100 మంది 10వ తరగతి విద్యార్థుల కు ఇంగ్లీష్, మాథ్స్,సైన్స్ సబ్జెక్ట్ లతో కూడిన బిట్ బ్యాంక్ లను అందించడం జరిగింది, ఈ సందర్భంగా చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హన్మంతు వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ



చదువు ఒక్కటే మనిషిని ఉన్నత స్థాయి కి తీసుకుని వెళ్తుంది అని ప్రతి ఒక్క విద్యార్థికి 10వ తరగతి అనేది చాలా విలువైనది కాబట్టి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు, మనఊరికి మంచి పేరు తీసుకొనిరావాలి అని ఉజ్వల భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలి అని సూచించారు, అలాగే ఈ విద్యా సంవత్సరం నుండి మార్కుల రూపంలో ఫలితాలు వెలువడిస్తున్నందున దేవరకొండ మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులలో టాప్ మార్కులు వచ్చిన విద్యార్థికి చంద్రన్న గోల్డ్ మేడల్ అందించడం జరుగుతుంది అని ఇందులో రూపాయలు 50 వేలు నగదు ప్రోత్సాహకం మరియు మెడల్ ప్రతి సంవత్సరం చంద్రన్న వర్ధంతి జనవరి 24వ తేదీన అందించనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పి పి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు, పాఠశాల ఉపాధ్యాయులు బక్కయ్య, సంతోష్ రెడ్డి,గిరి లక్ష్మయ్య,వినయ్ కుమార్,పాండరినాథ్ అం జయ్య, శ్రీపతి రావు ,హెప్సిబా,లోక్యా నాయక్,మెర్లిన్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, జగదీశ్వర్ చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హన్మంతు సాయి చంద్ర గౌడ్,అనిల్,పృథ్వీ,అంజి పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి




**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల వలె కృషి చేయాలని పిసిసి సభ్యులు ,పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో ఆత్మకూరు (ఎస్ )మండలం ఇస్తలాపురం గ్రామంలో నూతనముగా ఏర్పడిన గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అనంతరం వారిని పూలమాలలు శాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బీసు లింగయ్య గౌడ్, కంచర్ల లింగారెడ్డి, ముఖ్య సలహాదారులు సాగి లక్ష్మణ్ రావు, గంధం సత్తయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కప్పల చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇరుగు మల్లయ్య, దాసరి మహేష్, ప్రధాన కార్యదర్శి దామనూరి శ్రీనివాస్, మున్నా లింగయ్య, కోశాధికారి రాచకొండ మధు గౌడ్, కార్యదర్శి షేక్ రఫీ, నాయకులు శివ శ్రీను గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లక్షడప్పుకులు వెయ్యిగొంతుల కార్యక్రమానికి ముందుకొొచ్చి: 20 డప్పుకులు అందజేసిన దాతలు

**తోట చలమయ్య జ్ఞాపకార్థం తోట రాజేష్ కుమార్ 8డప్పుకులు**

**గడ్డం నాయుడు జ్ఞాపకార్థం వారి కుమారుడు గడ్డం కపిల్ భరద్వాజ్ 6 డప్పుకులు**

**గుడిపాటి ఎల్లయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు గుడిపాటి వెంకటేశ్వర్లు 6 డప్పులు**





**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 5**
మునగాల:మండలపరిధిలోని బరాకతి గ్రామంలో, లక్షడప్పులు వెయ్యి గొంతుల మహాప్రదర్శన హైదరాబాదులో జరిగే కార్యక్రమానికి తమవంతు సాయంగా తోట చలమయ్య గారి జ్ఞాపకార్థం వారికుమా రులు కోదాడ శ్రీ వెంకటేశ్వర సూపర్ మార్కెట్ నిర్వహకులు తోట రాజేష్ కుమార్ 8 డప్పులను ప్రోత్సాహకంగా అందించడం జరిగింది. మరోక దాత:అయినటువంటి గడ్డం నాయుడు జ్ఞాపకార్థం వారి కుమారులు గడ్డం కపిల్ భరద్వాజ్ 6 డప్పులు.మరోక దాత: గుడి పాటి ఎల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు గుడిపాటి వెంకటేశ్వర్లు 6 డప్పులను అందించటం జరిగింది.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, పాల్గొని డప్పులు ఇవ్వడానికి ముందుకొొచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీసీ యువనేత పిసి విద్యార్థి సంఘం జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ జన్మదిన వేడుకలు

**వృద్ధులు అనాధలకు పండ్లు పంపిణీ చేసిన బీసీవిద్యార్థిసంఘం జాతీయప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్**



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 5**
మునగాల: బీసీయువనేత బీసీ విద్యార్థి సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ జన్మదిన వేడుకలు బుధవారం నాడు ముకుందాపురం ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, హాజరై వృద్ధులు అనాధలకు పండ్లు పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ బీసీ సంక్షేమం కోసం విద్యార్థి యువత కోసం తండ్రి ఉద్యమ వారసత్వాన్ని ఆదర్శంగా తీసుకొని డాక్టర్ ర్యాగ అరుణ్ ఎంతగానో ఉద్యమించి పేదలకోసంకృషి చేశారని అలాగే ఎంతోమంది పేద విద్యార్థులకు చేయూతగా ఉండి వారి భవిష్యత్తు కోసం అండగా ఉన్నారని బీసీ హక్కుల కోసం ఎంతగానో ఉద్యమించారని అని అన్నారు డాక్టర్ ర్యాగ అరుణ్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని అలాగే భవిష్యత్తులో ఉన్నత పదవులలో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు బీసీ సేన రాష్ట్రకార్యదర్శి మాగంటి వీరేందర్ మాట్లాడుతూ, పేదవిద్యార్థుల సంక్షేమం కోసం డాక్టర్ ర్యాగ అరుణ్ ఎంతగానో కృషి చేశారనిఅన్నారు, ఈ కార్యక్రమంలో మండలనాయకులు బాధే అంజి ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, వాచపల్లి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## తాడువాయి గురప్పస్వామి ఆలయానికి 20,116/విరాళాన్ని అందజేసిన సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 5**
మునగాల: మండలపరిధిలోని తాడువాయి గ్రామంలో గురప్పస్వామి మహోత్సవానికి గట్టు ఉపేందర్ రావు తాడువాయి సొసైటీ డైరెక్టర్ 20,116/రూపాయలు విరాళాన్ని స్వామి వారికి అందించారు,ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వేనేపల్లి వీరబాబు, రాయల సాయికుమార్, మాలోత్ బాలు, గురప్పస్వామి కమిటీసభ్యులు వట్యాల వెంకన్న స్వామి, లొడంగి సంజీవ్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి



**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:**
చట్టసభల్లో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బీసీలకు 50% చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, అలాగే ఎంతో కాలంగా బీసీలు ప్రధానంగాడిమాండ్ చేస్తున్నట్లుగా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోటతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరినప్పటికీ కేంద్రం పెడచెవిన పెట్టిందని, నిన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విధంగా 56% గా ముస్లింలతో కూడిన బీసీల జనాభా ఉన్నదని అంతే అదే జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో 56% రిజర్వేషన్ కల్పించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని, బడ్జెట్లో కూడా నిధులు జనాభా ప్రాతిపదికగా కేటాయించాలని ఉపాధి అభివృద్ధికి ఖర్చు చేయాలని సబ్సిడీ రుణాలను మృత్తిదారులందరికీ అందించాలని ఆయన కోరారు. బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ముఖ్యంగా ముఖ్యంగా అన్ని జిల్లాల్లో బీసీ భవన్ లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రై సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కందుల వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి నాయకులు దొంతగాని సత్యనారాయణ గోపన బోయిన వెంకటేశ్వర్లు జక్కుల రమేష్ జక్కుల అంజయ్య కర్నే శ్రీనివాస్ జక్కుల రమణ పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్లకు అనుకూలంగా ఉన్నది

**ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కూలీలకు కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యతిరేకంగా ఉన్నది సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ శ్రీరాములు**





**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 5**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటులో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యతిరేకిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించిందని గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించలేదని ఉపాధి హామీ కి నిధులు పెంచకుండా మీరు ఎలా అభివృద్ధి చేయగలరని, విద్య వైద్యం ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధులు కేటాయింపులు చెయ్యలేదని, ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్ల నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు అందుకు తగినంత విధంగా నిధులు కేటాయించలేదన్నారు. ఈ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగానూ కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందన్నారు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, ఆదాని, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాసభ్యులు షేక్ సైదా, జె విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, డి వెంకట్ రెడ్డి, బి కృష్ణారెడ్డి, డి స్టాలిన్ రెడ్డి, యస్ పిచ్చయ్య, యన్ సైదులు, లింగయ్య, మండవ వెంకటాద్రి, వి వెంకన్న,యస్ నరసయ్య, జి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ**



**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఫిబ్రవరి 5:**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు చందూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ అన్నారు. గురువారం చందూరు మండల కేంద్రంలో పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ నిరసనగా సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ ఆదానీ , అంబానీలకు మేలు చేసే విధంగా ఉందని, ఆర్ఎస్ఎస్, కార్పొరేట్ శక్తులు దేశ ప్రయోజనాలను, బడ్జెట్ ను తమకు అనుకూలంగా నిర్ణయించే స్థాయికి మోడీ ప్రభుత్వం దిగజారిందని ఆయన అన్నారు. ఈ బడ్జెట్లోవిద్య, వైద్యంపై బడ్జెట్లో కేటాయింపులు జరగలేదని, అత్యధికంగాపేదలకు ఉపయోగపడే ఉపాధి హామీలో నిధులను పూర్తిగా తగ్గించి పేదల నోట్లో మట్టి కొట్టిందనివారు ఆరోపించారు. బీజెపి పాలిత రాష్ట్రాలకు, కూటమి భాగస్వామ్య పక్షాల రాష్ట్రాలకు బడ్జెట్లో కేటాయింపులు తప్ప మిగతా రాష్ట్రాలకు కేటాయించలేదని, బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆయన అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 63 వేల కోట్లు మాత్రమే ఉన్నదని, ఇంకా అదనంగా పెంచలేదని సంవత్సరానికి 200 పనిదినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయలు ఇవ్వాలనిఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపైన కనీస మద్దతు ధర పైన రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల పోరాటం చేస్తున్న రైతులకు కనీసం మద్దతు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వంవిఫలమైందన్నారు.ఒక దేశ ప్రధానిఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోస పూరితమైన కుట్ర అని అర్థమైతుందన్నారు. హైదరాబాదు నుండి విజయవాడ వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగు ఐదు గంటల సమయం పడుతుందని అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలి తెలుగు ప్రజలు కొట్లాడుతున్న ఆ ఊసే బడ్జెట్లో ఎత్తలేదని, మరి బిజెపి ఎంపీలు ఏం చేస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన అన్నారు.కేంద్ర మంత్రినిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకారిల్లె బడ్జెట్ లా ఉందని, విద్య వైద్యాన్ని విస్మరించారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, రైతు సంఘం నాయకులుఈరటి వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బల్లెం స్వామి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులుకత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి, బి పంగి నాగరాజు, రమేష్, అలివేలు, చంద్రమ్మ, కలమ్మ, ముత్తమ్మ,పెద్ద వెంకన్న,దానయ్య, కృష్ణయ్య, జంగమ్మ, బక్కమ్మ, లక్ష్మమ్మ, రేణుక,రజిత, ఎల్లమ్మ, యాదయ్య, రామచంద్రం, నరసింహ, రాము,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, నగేష్, నరేష్, సుమన్, శేఖర్, నరసింహ, జానీ, బిక్షం, చిరంజీవి, సత్యనారాయణ, సత్తయ్య, శ్రీను, అంజి, రమేష్, కుమార్, సురేష్ దితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓలు, సూపర్వైజర్లు క్షేత్ర పర్యటనలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలి



**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
సిడిపిఓలు, సూపర్వైజర్లు క్షేత్ర పర్యటనలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో అంగన్వాడీ భవన నిర్మాణాలు, విద్యుత్ సరఫరా, త్రాగు నీరు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీడీపీఓ లు, సూపర్వైజర్లు నెలలో కనీసం 20 అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని, కేంద్రాల్లో పారిశుధ్యం, నీటి సరఫరా, పౌష్టికాహారం, బాలామృతం, బియ్యం తదితర సరుకుల స్టాకు రిజిస్టర్ లను పరిశీలించాలని, కేంద్రాలకు వచ్చే పిల్లల హాజరు తప్పని సరిగా ఉండాలని అన్నారు. కొత్తగా నిర్మించే అంగన్వాడీ భవనాలు నిర్మాణాలు పూర్తి చేయా లని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను జిల్లా సంక్షేమ అధికారిని పరిశీలించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న భవనాల్లో కేంద్రాలను నడుపకూడదని తెలిపారు. జిల్లాలో అంగన్వాడీ లకు స్వం త భవనాలు ఉండి విద్యుత్ సరఫరా లేని వాటికి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమున్న కేంద్రాలకు విద్యుత్ సరఫరాకు మీటర్లను సరఫరా చేయాలనీ విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్‌ను ఆదేశించారు. విద్యుత్ శాఖ ఏఈఈ, సూపర్వైజర్ జాయింట్ తనిఖీ చేసి విద్యుత్ సరఫరా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు త్రాగునీటి సరఫరాకు మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వాలని తెలిపారు. వచ్చే వేసవి లోగా అన్ని కేంద్రాలకు నీటీ సరఫరా అయ్యే విధంగా చూడాలని మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సామ్ మామ్ పిల్లలపై శ్రద్ధ కనబరచాలని తెలిపారు. రిపోర్టింగ్ సరిగా నమోదు చేయాలనీ తెలిపారు. సూపర్వైజర్స్ పనితీరును, పర్యటనలను సిడీపీఓ లు పర్యవేక్షించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు పోషకా హారం సరఫరా లను తనిఖీ చేయాలని తెలిపారు. కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్య ఎక్కువగా నమోదు చేయడం , పిల్లల హాజరు తక్కువగా ఉండడం గమనించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీల పనితీరును మెరు గుపరచి పిల్లలు, బాలింతలు, గర్భి ణీలు సంఖ్య పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని ఏ.ప్రమీల, టాస్క్ ఎస్ఈ శ్రావణ్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈలు దుర్గా ప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ రమేష్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, సిడీపీఓ లు, సూపర్వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణలకు పాల్పడిన ఇరువురి పై కేసు నమోదు

**మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 5**
మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో చిర్ర ప్రదీప్ ( ఎస్సీ మాదిగ) మునగలేటి శేఖర్ ( ఎస్సీ మాదిగ) దొడ్డారపు వెంకటేష్ ,పనస విజయ్ కుమార్ లు అదే గ్రామంలో మండవ సీతయ్య పొలం వద్ద కల్లు తాగి గ్రామంలోకి వస్తుండగా మండవ వెంకటాద్రి ఇంటి ముందకు వచ్చేసరికి కలకోవ గ్రామానికి చెందిన కాసాని బలరాం, కాసాని ముత్తయ్య, కాసాని వెంకన్న అను ముగ్గురు కులం పేరుతో దూషించి కాపు కాసి కర్రతో రాడ్లతో ప్రదీప్, శేఖర్, వెంకటేష్, విజయ్ కుమార్, లను నలుగురిని దారుణంగా కొట్టినారని, వారి తలలకు బలమైన గాయాలు కావడంతో వెంటనే అట్టి నలుగురు వ్యక్తులను అంబులెన్స్ లో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి చికిత్స గురించి పంపించడం జరిగింది. చిర్రా సతీష్ యొక్క ఫిర్యాదు పై ముగ్గురి పైన కేసు చేయడమైనది.
అదేవిధంగా కాసాని రేణుక భర్త బలరాం గ్రామం కలకోవా నిన్న రాత్రి 9 గంటల సమయంలో తన పొలం దగ్గర ఉన్నటువంటి కోళ్ల ఫారం దగ్గర పనిచేస్తున్న సమయంలో కలకోవా గ్రామంనకు చెందిన చీర్ర ప్రదీప్ మునగలేటి శేఖర్ దొడ్డారపు వెంకటేష్ పనస విజయ్అక్కడ కళ్ళు తాగుతూ కూర్చొని పెద్ద మంట పెట్టుకొని ఉండగా బలరాం వారి దగ్గరికి వెళ్లి మంట పెట్టడం వల్ల కోళ్లు అరుస్తున్నాయి ఇక్కడి నుంచి వెళ్ళమని చెప్పగా పై నలుగురు ఫిర్యాదుదారు మరియు తన భర్తతో గొడవపడి చంపుతామని భయపెడుతుండగా ఫిర్యాదురాలు తన భర్త అన్నలు అయిన కాసాని ముత్తయ్య కాసాని వెంకన్న లకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పగా పై నలుగురు అక్కడ నుంచి పారిపోవడం జరిగింది వెంటనే ఫిర్యాదురాలు తన భర్త తన బావలు అందరు కలిసి గ్రామ పెద్దమనిషి అయిన మండవ వెంకటాద్రి ఇంటికి వెళ్లి జరిగిన విషయం వివరించి బయటకు వస్తుండగా అప్పటికే ఇంటి బయట కాపుగాసి ఉన్నటువంటి పనస విజయ్ ,దొడ్డరపు వెంకటేష్ ,మునగలేటి శేఖర్ ,చిర్ర ప్రదీప్ అకారణంగా కర్రతో దాడి చేసి గాయపరచగా ఫిర్యాది మరియు వాళ్ళ అన్నలు ఇద్దరి కూడా రక్తస్రావం కావడంతో వారిని వెంటనే సూర్యపేట ఏరియా ఆసుపత్రికి చికిత్స గురించి పంపించడం జరిగింది . కావున ఇరువురిపై కౌంటర్ కేసులు చేయడం జరిగిందనీ మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**సైబర్ క్రైమ్ పై అప్రమత్తంగా ఉండాలి. డిఎస్పీ శ్రీనివాసరావు**




**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 5**
మునగాల మండలం ఆదర్శ పాఠశాలలో మునగాల పోలీస్ వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలు పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సైబర్ క్రైమ్ ఇన్చార్జ్ డిఎస్పి ఎస్. శ్రీనివాసరావు పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ ,ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి ,మహిళా కానిస్టేబుల్ జ్యోతి, కానిస్టేబుల్ శివ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సైదయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతి

**రైతు భరోసా చారిత్రాత్మకం**

**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

**ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మి తిరుపతి**



**డిండి దేవరకొండ నీలగిరి వార్త**
తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఎకరా సాగులో ఉన్న భూములకు రైతు భరోసా కింద నిధులు జమ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మి తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో ముఖ్యమంత్రికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీ తెలంగాణ రైతాం గానికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా రైతు భరోసాను అమలు చేసి చూపించారని ఆమె తెలిపారు. జనవరి 26న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ళను లాంచనంగా దేశ చరిత్రలో ఇప్పటివరకు ఎవరు చేయలేని విధంగా అమలు చేసి చూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు నిరుపేదలకు రైతులకు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రైతులు భూమిలేని నిరుపేదలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం

**హయత్ నగర్ నీలగిరి వార్త (పిబ్రవరి5):**



కుటుంబ సభ్యులతో గొడవ పడి ఇంట్లో చెప్పకుండా వెళ్ళిన సంఘటన హయత్ నగర్ పోలీసు స్టేషను పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూర్ లోని టెలిఫోన్ కాలనీకి చెందిన మేడారం శ్రీనివాస్ (29) కార్పెంటర్‌గా పనిచేస్తూ ఉండేవాడు. ఈ నెల 3న, కుటుంబ సభ్యులతో గొడవ పడ్డాడు. మరుసటి రోజు ఉదయం ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్ళాడు. సాయంత్రం తిరిగి ఇంటి కి రాకపోవడంతో తండ్రి మదనాచారి ఫోన్ చేయగా ఫోన్ స్విచాఫ్ అని వచ్చింది. తెలిసిన బందువులు స్నేహితులు వద్ద విచారించినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి మంగళవారం హయత్ నగర్ పోలీసులకు తన కొడుకు కనిపించడం లేదని ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్ జాగృత దివాస్ సందర్భంగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
బుధవారం రోజున సైబర్ జాగృత దివాస్ సందర్భంగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం జెడ్ పి హెచ్ ఎస్ ఇంద్ర నగర్ కాలనీ, కామారెడ్డి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో

1. క్రిప్టో కరెన్సీ /బిట్ కాయిన్ ఫ్రాడ్
2. పిరమిడ్ /మల్టి లెవల్ మార్కెటింగ్ ఫ్రాడ్
3. జంపుడ్ డిపాజిట్ ఫ్రాడ్
4. .డిజిటల్ అరెస్ట్
5. ఏపీకే ఫైళ్లు
6. బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్
7. ఇన్వెస్ట్మెంట్స్ (స్టాక్) మోసాలు
8. డైల్ 1930 ప్రాముఖ్యత
9. గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ కానిస్టేబుల్ ప్రవీణ్, మరియు స్కూల్ అధ్యాపకులు మరియు విధ్యార్ధులు పాల్గొన్నారు.

## రాజన్న సన్నిధిలో జానపద కళాకారుని జబర్దస్త్ వర్షిని



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
జానపద కళాకారుని జబర్దస్త్ వర్షిని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం దర్శించుకున్నారు బద్ది పోచమ్మ బోనాల నేపథ్యంలో రాజన్న స్వామి వారి దర్శించు కున్నట్లు తెలిపారు స్వామివారి దర్శనం తర్వాత నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాజన్న ఆలయ 28 రోజుల హుండీ ఆదాయం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రూ.1 కోటి,87 లక్షల 20 వేల 966 రూపాయలు.
1,87,20,966 రూపాయలు
బంగారం: 115 గ్రాముల 900 మిల్లి గ్రాములు
వెండి: 09 కిలోల 500 గ్రాములు
వేములవాడ రాజన్న సన్నిధిలో 28 రోజుల హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి శ్రీ వినోద్ ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీసత్యనారాయణ ఏఈఓలు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడ్డ శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి స్థిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఎంతో కనుల విందుగా అంగరంగ వైభవంగా మండల కేంద్రంలో మారుమోగుతున్న కార్యక్రమాలు బుధవారం రోజు ప్రతిష్ట కానున్న విగ్రహాలకు జలాభిషేకం చేయడానికి వాసవి కుటుంబ సభ్యులు సతి సమేతంగా ఏక వస్త్రధారణతో ఆర్య వైశ్యులు ప్రతి ఇంటి నుండి ఒక సర్వలో పవిత్ర గంగ జలాన్ని తీసుకొని గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని గ్రామంలో గల్లి గల్లి తిరిగి తీసుకొని గుడి వద్దకు పోయి నూతన విగ్రహాలకు ప్రతి ఒక జంటతో జలభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు మరియు వాసవి ఆర్యవైశ్య సభ్యులు సతీ సమేతంగా అందరూ పాల్గొనడం జరిగింది.

## కార్మిక వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రంలో సిఐటియు నిరసన

### కేంద్రప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దహనం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు కర్షకులకు ప్రజలకు వ్యతిరేకంగా సంపన్న వర్గాలకు మేలు చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఆగ్ర హం వ్యక్తం చేస్తూ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో కామారెడ్డి ఆర్డీవో ఆఫీస్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూలి కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ఈ ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థం అవుతుందని తీవ్రంగా మండిపడ్డారు. కార్పొరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపద దోచి పెట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయడం బిజెపి మతోన్మాద ఆర్థిక దివాలకోరు తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశంలో సంపద సృష్టించే కార్మికులు కర్ష కులు మున్సిపల్ గ్రామపంచాయతీ ఆశ అంగన్వాడి మధ్యాహ్నభోజనం ఐకేపీ. అసంఘటిత రంగ కార్మికులకు పేదలు ప్రజల పైన భారాల మోపే పద్ధతిలో ఈ బడ్జెట్ ఉ ఒడడం సిగ్గుచేటు అన్నారు. కార్మికుల కనీస వేతనాలు పెంచే ఆలోచన ఈ బడ్జెట్ లో లేదన్నారు ఈ బడ్జెట్ దేశం లో పేదరికం నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని ఈ బడ్జెట్‌ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అంబానీ ఆదాని బడా కార్పొరేట్ శక్తులకు గులాంగిరి చేస్తుందని ఈ విధా నాలను ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. రాబోయే కాలంలో కార్మిక వర్గం కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేసే బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధంకావాలని పిలుపు నిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉ పాధ్యక్షులు రాజనర్సు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్. మున్సిపల్ ఉపాధ్యక్షులు ప్రభు, నాయకులు సంతోష్, నరేష్, ప్రభాకర్, హెల్ది సాయిలు, శ్రీనివాస్, యాదగిరి, ప్రశాంత్, మల్లేష్ రాజ్.కళ్యాన్.లింగం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మరియు పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం

### రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
తెలంగాణ రాష్ట్రం లో త్వరలో జరుగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మరియు పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి నాలుగు జిల్లాలు ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ కరీంనగర్ జిల్లాల అధ్య క్షుల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సభ్యులైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య పటేల్ మరియు పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్ పటేల్ కు సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది జిల్లా అధ్యక్షులు అందరకు మున్నూరు కాపు రాష్ట్ర సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ఓటరు లిస్టులను ఇవ్వటం జరగింది అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించడం జరిగింది ఇట్టి సమావేశానికి రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు వొంటెల రత్నాకర్ పటేల్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి బొరి గాం రాజారాం మెదక్ జిల్లా అధ్యక్షులు బట్టి ఉదయ కుమార్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరి శంకర్ పటేల్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు తాడేం రంజిత కృష్ణ మూర్తి పెద్దపల్లి జిల్లా అధ్య క్షులు మలక రామస్వామి పటేల్ రాష్ట్ర యువత ప్రధాన కార్య దర్శి సత్తినేని శ్రీనివాస్ నిజామాబాద్ ప్రధాన కార్యదర్శి గాండ్ల లింగం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు బోప్ప దేవయ్య లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం ఆంజ నేయులు కొట్టె మహేష్ పటేల్ పాటుగా పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సం దర్భంగా బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం. ఏఐకేఎస్ రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు రాలు ఆమె మాట్లాడుతూ బడ్జెట్లో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వము చిన్నచూపు చూసిందని పాలమూరు రం గారెడ్డి ఉక్కు బయ్యారం లాంటి పట్టించుకోలేదని అలాగే నిరుద్యోగ సమస్యపై కూడా పట్టించుకోలేదని ఉపాధి హామీ పథకం పథకానికి కేవలం 86 వేల కోట్లు కేటా యించడం జరిగిందని జిడిపి విద్యకు 6% వైద్యానికి 3% కేటాయించడం జరిగిందని ప్రజా పంపిణీ వ్యవస్థను ఆహార భద్రతను కాపాడాలని అలాగే అంగన్వాడి ఎస్సీ ఎస్టీ బీసీ మెయిన్స్ చిల్డ్రన్స్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభు త్వం పట్టించుకోలేదని అదే బీహార్ ఆంధ్రప్రదేశ్ లకు బడ్జెట్ ఎక్కువ కేటాయించడం తెలంగాణపై వారి ప్రభు త్వం కాదని చిన్న చూపు చూడడం జరిగిందని ఆమె అన్నారు. విద్య వైద్యం ఉపాధికి బడ్జెట్ కేటాయించక పోవడం తెలంగాణ ప్రజలను ఆగౌరవం పర్చినట్లుగా ఆమె అన్నారు. అదేవిధంగా 2025 26 కేంద్ర బడ్జెట్ నిరుపేద వ్యతిరేక పేదలను పట్టించుకోనని బడ్జెట్ అని రైతులను సైతం గిట్టుబాటు ధరకు సైతం పట్టించుకోలేని బడ్జెట్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి.ఎల్. దశరథ్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ రాజశేఖర్ ప్రెసిడెంట్ దేవయ్య మల్లేష్ హైదర్ కాసిం సాయిలు నాగమణి రాజమణి రేఖ భాషవ్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు శివప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కామారెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా ఇంచార్జ్ పశ్య పద్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము తెలంగాణపై బడ్జెట్ విషయంలో ఇతరుల రంగాలలో చిన్నచూపు చూస్తున్నారని ప్రజలకు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని నిత్యవసర ధరలు ఆకాశాన్ని అందుతున్న ధనిక వర్గానికి అనుకూలంగా బడ్జెట్ను ప్రవేశపెట్టారని ఉన్నత వర్గ సంబంధించిన వారి గురించి ఆలోచిస్తున్నారని నిరుపేదలను మరి నిరుపేదలుగా బిజెపి ప్రభుత్వము విధానాలు అమలు చేస్తున్నాయని కేవలం మతాల మధ్య చిచ్చు పెడుతూ మతం పేరుతో ఎన్నికల్లో ఓట్లు దండుకున్నారు కానీ సామాన్యుడు బతికే పరిస్థితి లేదని నిరుద్యోగం అధిక ధరలు అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేయడం నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆమె అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో సంవత్సరమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరుపేదలకు ఎన్నికలలో హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కార్మిక రంగాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆమె అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను ఇచ్చిన గ్యారంటీలను పథకాలను వెంటనే అమలు చేయాలని లేకుంటే గ్రామ మండల జిల్లా స్థాయిలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు నిర్మిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దుబాస్ రాములు, జిల్లా నాయకులు శంకర్ రాజమణి మల్లేష్ దేవయ్య నాగమణి రేఖ సాయిలు కాసిం హైదర్ రాజవ్వ శివప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన తహశీల్దార్

### కన్నవారి కలలు నిజం చేయాలి!! కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి: తహశీల్దార్



ముదిగొండ నీలగిరి వార్త ఫిబ్రవరి 5
ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ పాఠశాలను ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్ మరియు బాత్రూంలను, తరగతి గదులను పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడుతూ సమస్యలు ఏం అయినా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు సురక్షిత మంచి నీళ్ళు,భోజనం వస్తున్నాయా అని అడగ్గా వస్తున్నాయని బదులు ఇచ్చారు అనంతరం పదవ తరగతి,ఇంటర్మీడియట్ విద్యార్థినుల మంచిగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు దూరంగా ఉన్నామని భావనను దరి చేరనివ్వకుండా మంచిగా చదువుకుని జీవితంలో కన్నవారి కలలు నిజం చేయాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చక్కగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని వి ద్యార్థు నులకు సూ చించారు మీరు బాగా చదువు కోవాలని విద్యార్థి నులకు తహశీల్దార్ భరోసా కల్పించారు .ప్రభుత్వ మెనూ ప్రకారం శుచి రుచిగా ఉన్న పౌష్టిక ఆహారం అం దించాలని ఆదేశిం చారు సీజనల్ వ్యా ధుల కాలం పరిస రాలు నిత్యం పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం విద్యా ర్థినిలకు నాణ్యమైన విద్య, వసతి, పౌష్టిక ఆహారం అం దిస్తోందని విద్యార్థినిల విద్యా ఆరోగ్యం పట్ల రాజీపడే ప్రసక్తే లేదని అన్నారు తహశీల్దార్ వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,ప్రసన్న కుమార్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా తదితరులు ఉన్నారు.

## బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో నిత్యం వందలాది మంది జీవనో పాధి కోసం పల్లెల నుంచి పట్టణానికి వచ్చే వారికోసం సరైన రవాణా సౌకర్యం లేకపో వడంతో 40 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియో జకవర్గ ప్రజలు పడు తున్న కష్టం తీరాలనే ఉద్దేశంతో ఎల్లారెడ్డి లో నుతన బస్ డిపో ఏర్పాటు చేయాలని మరియు ప్రతి మారుమూల గ్రామాలకు బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరు తూ రవాణా శాఖమంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్.

## తాండూరు ఫ్యాక్స్ చైర్మన్ చైర్మన్ కుమార్తె వివాహానికి హాజరైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు

### నాగిరెడ్డిపేట్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణరావు ఠాకూర్



నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తాండూరు ఫ్యాక్స్ చైర్మన్ గంగారెడ్డి కుమార్తె వివాహానికి హాజరై కావటం జరిగింది .ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మైనార్టీ మండల అధ్యక్షులు ఇమామ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేశ్వర్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గులాము హుస్సేన్, బంజర తండా ఇంచార్జ్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
సంస్థాగత మార్పుల్లో భాగంగా కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, ఎల్లారెడ్డి, జుక్కల్ కామారెడ్డి నియోజకవర్గాల పరిధిలోని 22 మం డలాలకు నూతన అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ బీజేపీ కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ప్రకటన విడుదల చేయటం జరిగింది.నూతన అధ్యక్షుల నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలియజేయటం జరిగింది.

## కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ జన్మదిన వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ జన్మదిన వేడుకలను బుధవారం హైదరా బాద్‌లో నిర్వహించారు. బీఆర్ఎస్ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, యువజన విభాగం పట్టణాధ్యక్షుడు చెలిమెల భానుప్రసాద్, నాయకులు కృష్ణ యాదవ్, ఈశ్వర్, సమీర్, బాబాగౌడ్, రాజ్ కుమార్, కుమార్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్థిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు జరుపుతున్న విశ్వబ్రాహ్మణులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో దోమకొండ విశ్వబ్రా హ్మణుల ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నూతన స్థిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు మండలంలో జోరందుకుంటున్న కార్యక్ర మాలను చూసి ప్రజలందరూ బ్రహ్మంగారు చెప్పిన కాలజ్ఞానాన్ని మళ్లీ ఒకసారి గుర్తు చేసుకుంటున్నారు. బుధవారం రోజు బ్రహ్మంగారి ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా హోమ యజ్ఞలతో కనుల విందుగా కార్యక్ర మాలను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణుల సంఘ సభ్యులు సతీ సమేతంగా అందరూ పాల్గొనడం జరిగింది.

